మేడారం జాతరను విజయవంతం చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్ ఝా
- నగరంలో పలు చోట్ల ఏర్పాట్ల పరిశీలన

నగరంలో పర్యటిస్తున్న కలెక్టర్, సీపీ తదితరులు

హనుమకొండ చౌరస్తా/ కాజీపేట, ఫిబ్రవరి 15 : అధికారులు సమన్వయంతో పని చేసిమేడారం మహా జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మేడారం మహా జాతర నేపథ్యంలో కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌తో పాటు అలంకార్ జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, ఆరెపల్లి, వరంగల్ బస్టాండ్ ప్రాంతాలను గురువారం పరిశీలించారు. మేడారం జాతరకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల కోసం కాజీపేట రైల్వే స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక బస్టాండ్‌ను పరిశీలించారు. అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, ఏసీపీలు భోజరాజు, దేవేందర్‌రెడ్డి, కిరణ్ కుమార్, బోనాల కిషన్, వరంగల్ డీఎం గుండా సురేశ్, ట్రాఫిక్ సీఐలు శ్రీధర్, సీతారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల డీఐజీ సుభాషిణితో కలెక్టర్ సమావేశం

హనుమకొండ చౌరస్తా : హనుమకొండలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ సుభాషిణి గురువారం సమావేశమయ్యారు. కమలాపూర్, పరకాల మండలాల పరిధిలోని భూములకు మార్కెట్ వ్యాల్యూ ఎక్కువ ఉందని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఈ మండలాలకు సంబంధించిన భూములకు గతంలో మార్కెట్ వ్యాల్యూ ఎంత ఉండేది? ఇప్పుడు ఎంత ఉందనే వివరాలను కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, మహేందర్ జీ, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, సబ్ రిజిస్ట్రార్ మోజెస్ భాస్కర్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

మార్కెట్‌కు 3 రోజులు సెలవు

కాశీబుగ్గ, ఫిబ్రవరి15 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ఇస్తున్నట్లు కార్యదర్శి క్యారం సంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 16న శుక్రవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు, 17న శనివారం వారాంతపు యార్డు బంద్, 18న ఆదివారం వారాంతపు సెలవు అని పేర్కొన్నారు. 19 నుంచి మార్కెట్‌లో క్రయవిక్రయాలు యథావిధిగా నిర్వహిస్తామని వివరించారు.

రేపు రక్తదానం శిబిరం

నర్సంపేట, ఫిబ్రవరి 15 : బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఈనెల 17న రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, సొసైటీ చైర్మన్లు పాల్గొనాలని కోరారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్నవారు శానబోయిన రాజ్‌కుమార్ 9701123749 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి నిట్‌లో అథ్లెటిక్స్, ఖోఖో పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : వరంగల్ నిట్‌లో 16, 17,18 తేదీల్లో ఇంటర్ ఎన్ఐటీ అథ్లెటిక్స్, ఖోఖో టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ దయానిధి తెలిపారు. దేశంలోని 20 ఎన్ఐటీల నుంచి 796 మంది విద్యార్థులు ఈ టోర్నీలో పాల్గొంటున్నారని, ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జోసెఫ్ బీ అబ్రహం హాజరుకానున్నట్లు తెలిపారు. విజేతలకు 18న బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు.

దూరవిద్యలో రీ అడ్మిషన్లు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : కేయూ దూరవిద్య కేంద్రంలో 2018–2019 నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొంది మధ్యలో నిలిచిపోయిన అభ్యర్థులకు తిరిగి అడ్మిషన్లు కల్పించనున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తెలిపారు. ఈ ఏడాది నుంచి సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నామని, డిగ్రీ రెండో, మూడో ఏడాదికి అడ్మిషన్లు కల్పించే అవకాశం ఉందని చెప్పారు. పీజీ కోర్సుల్లో 2024 మార్చి 1కి ముందు ప్రవేశం పొందిన అభ్యర్థులు కూడా ఆయా కోర్సుల్లో రీఅడ్మిషన్లు పొందాలన్నారు. వివరాలకు 0870–2461480, 2461490లో సంప్రదించాలని కోరారు.

రేపు క్యాన్సర్ వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 15: వరంగల్ దేశాయిపేట రోడ్డులోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ జన్ను పరంజ్యోతి తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అవగాహన, జాగ్రత్తను వివరిస్తారని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME

★ I, MIRZA ABDUL BAIG, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as MIRZA AFZAL BAIG, S/o. Mirza Yakoob Baig.
NT-311759

★ I, RAFIQ SULTANA, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as RAFEEQ SULTHANA, W/o. Mirza Afzal Baig.
NT-311759

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

పురుషోత్తంరావు(ఫైల్)

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 15 : ఇసుక ట్రాక్టర్ ఢీకొని మండలంలోని దండేపల్లికి చెందిన వర్ధెల్లి పురుషోత్తంరావు(46) మృతి చెందాడు. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పురుషోత్తంరావు–శైలజ దంపతుల ఇద్దరు కూతుళ్లు హసన్‌పర్తి శివారులోని ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నారు. దీంతో రోజూ వారిని పురుషోత్తంరావు బైక్‌పై తీసుకెళ్తుంటాడు. గురువారం చిన్న కుమార్తెను కళాశాలకు తీసుకెళ్తుండగా కమలాపూర్ మండలం ఉప్పల్‌కు చెందిన ఇసుక ట్రాక్టర్ బావుపేట వైపు నుంచి ఎదురుగా వస్తూ వీరి బైక్‌ను ఢీకొంది. దీంతో పురుషోత్తంరావుకు తీవ్ర గాయాలు కాగా, ఆయన కూతురు పక్కనే పొలాల్లో పడిపోయింది. దవాఖానకు తరలించగా పురుషోత్తంరావు మృతి చెందాడు. పెద్ద కూతురు ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ మనోజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య


స్వాత్రిక్ (ఫైల్)

కాశీబుగ్గ, ఫిబ్రవరి15 : బడికి పోవాలని తండ్రి మందలించినందుకు కుమారుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్‌లో జరిగింది. కాశీబుగ్గకు చెందిన మేడిపల్లి నాగరాజు పూల వ్యాపారం చేస్తున్నాడు. అతడికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కూతుళ్లు హాస్టల్‌లో చదువుతుండగా కుమారుడు స్వాత్రిక్ (14) కాశీబుగ్గలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. మూడు రోజులుగా స్కూల్‌కు వెళ్లకపోవడంతో కుమారుడిని నాగరాజు మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన స్వాత్రిక్ గురువారం తల్లిదండ్రులు లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పుష్‌పుల్ రైలు కిందపడి మరొకరు..

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 15: గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం దర్గా కాజీపేట రైల్వే గేటుకు సమీపంలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 48 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి డౌన్‌లైన్‌లో వెళ్తున్న పుష్‌పుల్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు 5.4 అడుగుల ఎత్తు, ఎడమ ఛాతిపై పుట్టుమచ్చ, బ్లాక్, రెడ్ కలర్ స్వెట్టర్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురిలో భద్రపరిచారు.

స్వాతంత్య్ర సమరయోధురాలి మృతి


రాములమ్మ (ఫైల్)

కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : నగరంలోని కాశీబుగ్గకు చెందిన స్వాతంత్య్ర సమరయోధురాలు ముచ్చర్ల రాములమ్మ(97) గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు బాకం హరిశంకర్, సిద్దోజు శ్రీనివాస్, గుర్రం సత్యనారాయణ, అల్లి అజయ్, మెరుగు ప్రకాశ్ పాల్గొన్నారు.

దాడి ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు

శాయంపేట ఫిబ్రవరి 15 : భూ పంచాయతీ విషయంలో పెద్ద మనిషిగా వచ్చిన కాంగ్రెస్ నాయకుడు తనను కొట్టాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ గురువారం తెలిపారు. కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన సంతోష్ కుమార్, సతీశ్ మధ్య భూ తగాదా నడుస్తున్నది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పోలెపల్లి శ్రీనివాస రెడ్డి కలుగుజేసుకుని నాలుగేళ్లుగా పంచాయతీ జరుగుతున్నని, కాంప్రమైజ్ చేసుకోవాలని, లేకపోతే పరువు పోతుందంటూ అనడంతో శ్రీనివాసరెడ్డి, సంతోష్ కుమార్ మధ్య వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరిగి సంతోష్ కుమార్ శ్రీనివాసరెడ్డి కొట్టాడు. సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పీఏసీఎస్ కార్యదర్శి సస్పెన్షన్

పర్వతగిరి, ఫిబ్రవరి15: మండలంలోని కల్లెడ, పర్వతగిరి పీఏసీఎస్ సెక్రటరీ చింతకాయల సురేశ్‌ను సస్పెండ్ చేసినట్లు వరంగల్ జిల్లా కోఆపరేటివ్ సొసైటీ అధికారి సంజీవరెడ్డి గురువారం వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిని కొనుగోలు చేసినందుకు, ఆ భూమి కొనుగోలు కోసం సంఘం నిధులను దుర్వినియోగం చేసినందుకు సురేశ్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇక్కడి బాధ్యతలు తాత్కాలికంగా వర్ధన్నపేట పీఏసీఎస్ సెక్రటరీ వెంకటయ్యకు అప్పగించినట్లు వెల్లడించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

కరీమాబాద్/గీసుగొండ, ఫిబ్రవరి 15: అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మామునూరు పరిధిలోని రెండు చోట్ల దాడులు చేసి, రూ.12,600 విలువ గల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అలాగే, గీసుగొండ మండలం అనంతారం గ్రామంలో మరిపుడి శ్రీనివాస్ బెల్టుషాపులో రూ. 4,070 మద్యం పట్టుకుని, కేసు నమోదు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు.

వ్యక్తిపై హత్యాయత్నం

నయీంనగర్, ఫిబ్రవరి 15 : వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఘటన కేయూ పీఎస్ పరిధిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వంద ఫీట్ల రోడ్‌లోని తులసీబార్‌లో మామా అల్లుళ్లు చందు, బాలాజీ మద్యం తాగారు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి చందుపై బాలాజీ పెట్రోల్‌ను పోసి నిప్పంటించాడు. స్థానికులు చందును వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

ఖిలావరంగల్, ఫిబ్రవరి 15: బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను కలెక్టర్ ప్రావీణ్య వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. డీఆర్డీవో పీడీ సంపత్‌రావు, సీపీవో జీవరత్నం, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్‌నాయక్, ఏపీడీ సాయిచరణ్, అలాగే నూతనంగా బాధ్యలు చేపట్టిన డీఆర్డీవో కౌసల్య, డిప్యూటీ సీఈవో పవన్‌కుమార్‌ను సన్మానించారు.

సకాలంలో రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 15 : సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 2023–2024లో పంట, వ్యవసాయం, పరిశ్రమలు, ప్రాధాన్యత రంగాలకు ఇప్పటి వరకు రూ.4,973 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పేదలకు సకాలంలో బ్యాంకు సేవలందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పజలకు తెలియజేయాలన్నారు. అనంతరం 2024–25కు రూ.4,891 కోట్ల కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కౌసల్యాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేశ్, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం సత్యం, అలీబాబా, నాబార్డ్ జీఎం రవి, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీజీవీబీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

బాలల హక్కుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. తన చాంబర్‌లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మూడు నెలల్లో ఐదు చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా 88 మంది బాలలకు రక్షణ కల్పించామన్నారు. కమిటీ సభ్యులు రామలీల, డాక్టర్ ఏ మధు, సంపత్, సుజాత, షాహిదా పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల కోసం మార్చి 14 లోపు తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు కోసం పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఓటరు నమోదు చేసుకున్న వారు కూడా మరోసారి చేసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 43,447 మంది మాత్రమే నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.

తాగునీరు వృథా చేస్తే చర్యలు : గ్రేటర్ ఇన్‌చార్జి కమిషనర్


కేయూ ఫిల్టర్‌బెడ్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న రాధికాగుప్తా

వరంగల్, ఫిబ్రవరి 15 : తాగునీటిని వృథా చేస్తే చర్యలు తీసుకుంటామని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా హెచ్చరించారు. గురువారం ఆమె గ్రేటర్‌లోని గోపాల్‌పూర్ ఎక్స్ రోడ్, ద్వారకసాయి కాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ, కేయూ ఫిల్టర్‌బెడ్, లార్డ్ వృద్ధాశ్రమం ప్రాంతంలో తాగునీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాగునీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలు కాలనీల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, రోజూ స్వచ్ఛ ఆటో వస్తుందా? అని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ నీళ్లు రోడ్డు మీదకు వస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయగా, వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భీమయ్య, బాషా నాయక్, ఏఈ రాగి శ్రీకాంత్, ఆర్ఐ సురేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు తెలంగాణ అభివృద్ధి పట్టదు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

న్యూశాయంపేట/కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : ఆరు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు తెలంగాణ అభివృద్ధి పట్టదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. హంటర్‌రోడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, గుండేటి విజయ రామారావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పెసరు విజయ్ చందర్‌రెడ్డి, డా.కాళీప్రసాద్, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, రావుల కోమల కిషన్, జలగం అనిత రంజిత్, బైరి శ్రావణ్, పిట్టల కిరణ్, సిద్దం నరేశ్ పాల్గొన్నారు. కాగా, వరంగల్‌లో ఓసిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాసంలో ఎంపీ అర్వింద్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు.

సీపీని కలిసిన ఏసీపీలు

సుబేదారి, ఫిబ్రవరి 15 : కొత్తగా నియామకమైన ఏసీపీలు మర్యాదపూర్వకంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిశారు. గురువారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో కాజీపేట, నర్సంపేట, జనగామ, వర్ధన్నపేట, మామునూరు ఏసీపీలు తిరుమల్, కిరణ్‌కుమార్, దామోదర్‌రెడ్డి, నర్సయ్య, సతీశ్ బాబు సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా, డీజీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యనారాయణను వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా నియమించారు. ఈ మేరకు గురువారం డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

శాయంపేట/పరకాల/దామెర/నడికూడ/ఐనవోలు, ఫిబ్రవరి 15 : జిల్లావ్యాప్తంగా పలువురు ఎంపీడీవోలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. శాయంపేట ఎంపీడీవోగా ఫణిచంద్ర, పరకాల ఎంపీడీవోగా ఆంజనేయులు, దామెర ఎంపీడీవోగా గుమ్మడి కల్పన, నడికూడ ఎంపీడీవోగా సీహెచ్ శ్రీనివాస్, ఐనవోలు ఎంపీడీవోగా పులి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించగా, వారికి స్థానిక సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి, స్వాగతం పలికారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

హనుమకొండచౌరస్తా/ నర్సంపేట/ కరీమాబాద్/ ఖానాపురం/ నల్లబెల్లి, ఫిబ్రవరి 15 : సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మామిండ్ల రాజుతో విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం వేయిస్తంభాల గుడి నుంచి శోభాయాత్ర ప్రారంభించారు. గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజీనాయక్ మాట్లాడుతూ బంజారాల ఐక్యతకు సేవాలాల్ మహరాజ్ కృషి చేశారన్నారు. సీఐ కాశీరాం, దివ్యరాణీ నాయక్, సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి గుగులోత్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బాలునాయక్, గుగులోత్ వినేశ్, సుందర్ నాయక్, తేజావత్ ఫణికుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరసింహనాయక్, జడ్పీటీసీ సింగ్‌లాల్, ఎల్‌హెచ్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు. అలాగే, నర్సంపేటలో సేవాలాల్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సేవాలాల్ ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, మామునూరు, ఖానాపురం మండలం కొత్తూరు, నల్లబెల్లి మండలం మేడెపల్లి లక్ష్మీతండాలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు.

హనుమకొండ చౌరస్తా : ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు

హయగ్రీవాచారి మైదానంలో ప్రత్యేక క్యాంపు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్స్‌లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. వరంగల్–1 డిపో ఆధ్వర్యంలో మేడారం క్యాంపులో నాలుగు క్యూలైన్లతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఈ నెల 18 నుంచి క్యాంపు అందుబాటులోకి వస్తుందని, భక్తులు వినియోగించుకోవాలని వరంగల్–1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు కోరారు.

అగ్రంపహాడ్ జాతరలో భక్తుల సందడి


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 15 : అగ్రంపహాడ్ సమ్మక్క–సారలమ్మ జాతరలో గురువారం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద భక్తులు పసుపు, కుంకుమ, నిలువెత్తు బెల్లం, ఒడి బియ్యం సమర్పించారు. తలనీలాలు సమర్పిస్తున్నారు. చెట్ల కింద విడిది చేస్తున్నారు. జాతర పరిసరాల్లో పలు రకాల దుకాణాలు వెలిశాయి. రోజు రోజుకు పెరుగుతున్న భక్తులతో సందడి నెలకొంది. కాగా, జాతరలో జరుగుతున్న పనులను తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సంతోష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డీఈ లింగారెడ్డి, పీఆర్ ఏఈ లత, ఎండోమెంట్ అధికారి శేషగిరి, జూనియర్ అసిస్టెంట్ గోపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయంలో మహా సుదర్శనయాగం

కాశీబుగ్గ, ఫిబ్రవరి15 : కాశీబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలో గురువారం వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా సుదర్శన యాగం నిర్వహించారు. లోక కల్యాణం కోసం యాగం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు చిలుపూరి సురేశ్, కృష్ణమాచార్యులు, రామాచార్యులు, ఎస్ సమ్మక్క, శ్రీరాం పెద్దన్న, పుష్పలీల, కూరపాటి రోజా, కోల కవిత, మంచాల సృజన, శ్రీనివాస్, బొద్దుల భాస్కర్, విక్కీ, రాగుల ప్రసాద్, గడ్డం భాస్కర్ పాల్గొన్నారు.

రాగంపేటలో పెద్దమ్మ తల్లి విగ్రహప్రతిష్ఠాపన

ఖానాపురం, ఫిబ్రవరి 15 : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం రాగంపేటలో పెద్దమ్మతల్లి ఆలయం నిర్మాణం చేపట్టి విగ్రహప్రతిష్ఠాపన చేపట్టారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే దొంతి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో గ్రామస్తులంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీ ప్రకాశ్‌రావు–పద్మ దంపతులు, మాజీ సర్పంచ్ ఐలయ్య, ఐలేశ్, హరిబాబు, జగన్‌రెడ్డి, సాగర్ రావు, ఆలయ కమిటీ బాధ్యులు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

సుబ్బయ్యపల్లిలో దుర్గామాత విగ్రహం..


పూజలు చేస్తున్న భక్తులు

హసన్‌పర్తి : మండలంలోని సుబ్బయ్యపల్లిలో శ్రీదుర్గమాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు పసుపు, కుంకుమలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. కొక్కిరాల రవీందర్‌రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కే గంగాధర్, రాజు, రాకేశ్, రోహిత్, రాజు, చందు, సమ్మయ్య, వెంకటేశ్, కరుణాకర్, కుమార్ పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

గిర్మాజీపేట, ఫిబ్రవరి 15 : బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (శుక్రవారం) నిర్వహించే స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వేంటేశ్వరాలయ ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి కోరారు. గురువారం అర్చకులు శ్రీధరాచార్యులు, శేషాచార్యులు, చిన్న జీయర్ స్వామి శిష్య బృందం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసాచార్యులు, వెంకటేశ్వర సమితి అధ్యక్షుడు గందె గోవిందరాజులు, సిబ్బంది సాంబయ్య, రాధమ్మ, విజయమ్మ, భక్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ జగన్మోహన్‌రావు

టీజీవో బలోపేతానికి మెంబర్‌షిప్ డ్రైవ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : టీజీవో బలోపేతానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో మెంబర్‌షిప్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు అన్నారు. అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల సభ్యుల సమావేశం గురువారం టీజీవో భవన్‌లో జరిగింది. కేంద్ర సంఘం నాయకులు సత్యనారాయణ, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అసోసియేషన్‌ను బలోపేతం చేయడానికి గెజిటెడ్ అధికారులు మెంబర్‌షిప్ తీసుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాలన్నారు. వరంగల్, భువనగిరి, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శ్యాం, వరంగల్ కార్యదర్శి ఫణికుమార్, హనుమకొండ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కిరణ్‌కుమార్‌గౌడ్, రాజేశ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ రైతుగా భిక్షపతి ఎంపిక

భిక్షపతిని సన్మానిస్తున్న అధికారులు

పరకాల, ఫిబ్రవరి 15: జిల్లా ఉత్తమ రైతుగా మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కానుగుల భిక్షపతిని ఎంపిక చేసి పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆకాశవాణి కేంద్ర అధికారులు సన్మానించారు. జాతీయ రేడియో కిసాన్ దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆకాశవాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఉమారెడ్డి భిక్షపతిని సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు రవికుమార్, డాక్టర్ పసుల ఎల్లయ్య పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులకు హోండా యాక్టివాలు


వాహనాలను అందజేస్తున్న అమిత్ భయ్యా

వరంగల్, ఫిబ్రవరి 15 : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ ఆఫీసర్లకు హోండా యాక్టివా వాహనాలను అందజేశారు. బ్యాంక్ ఆధ్వర్యంలో 37 వాహనాలను కొనుగోలు చేశారు. గురువారం ములుగు రోడ్డులోని నాగార్జున హోండా షోరూంలో హెచ్ఎంఎస్ఐ ఏరియా ఇన్‌చార్జి అమిత్ భయ్యా వాహనాలను అప్పగించారు. కార్యక్రమంలో బ్యాంక్ రీజినల్ హెడ్ సత్యం, డిప్యూటీ రీజినల్ హెడ్ రంగయ్య నాయుడు, నాంపల్లి శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ జీవన్‌కుమార్, భూక్యా వినోద్‌కుమార్, నాగార్జున హోండా షోరూం ఎండీ అరుణ్‌కుమార్, నాగార్జున, సిబ్బంది దిలీప్‌కుమార్, చైతన్య జ్యోతి, కరుణాకర్ పాల్గొన్నారు.

రేపు చైతన్య యూనివర్సిటీ స్నాతకోత్సవం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య(డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయం) వర్సిటీ 12వ స్నాతకోత్సవం ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు కులపతి సీహెచ్ పురుషోత్తంరెడ్డి తెలిపారు. గురువారం యూనివర్సిటీలో ఆయన మాట్లాడుతూ.. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరవుతారని తెలిపారు. డిగ్రీలో 8 మంది, పీజీలో 9 మంది విద్యార్థులు బంగారు పతకాలను అందజేయనున్నట్లు, 756 మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉపకులపతి ప్రొఫెసర్ దామోదర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవీందర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గాదె రాంబాబు, వైస్ చైర్మన్ సాత్వికరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఇనుగాల విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు రేపు ఓరియంటేషన్

కరీమాబాద్, ఫిబ్రవరి 15: జిల్లాలోని టెన్త్ విద్యార్థులకు శనివారం నాని గార్డెన్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వడుప్సా జిల్లా ముఖ్య సలహాదారుడు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. గురువారం ఉర్సు గుట్ట వద్ద అంబటి వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆడెపు శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్ల రవి, జిల్లా సలహాదారుడు కోడం శ్రీధర్, నాయకులు ఆడెప వెంకటేశ్వర్లు, ముక్కెర రవీందర్, దాసి సతీశ్‌మూర్తి, కూచన క్రాంతికుమార్, జ్ఞానేశ్వర్‌సింగ్, చక్రపాణి, కూరపాటి మోహన్ పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా రవిచంద్ర ఎంపికపై హర్షం


స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 15: రాజ్యసభ అభ్యర్థిగా రెండోసారి వద్దిరాజు రవిచంద్రను ఎంపిక చేయడం పై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో రవిచంద్ర అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున పటాకులు కాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీణవంక కిరణ్, బీ విజయలక్ష్మి, రొయ్యల పావని, పాషా, జాగృతి తూర్పు కన్వీనర్ తాంద్ర భాస్కర్, వద్దిరాజ్ యూత్ సభ్యులు ఏరుకొండ వినయ్, రమేశ్, సందీప్, శ్రవణ్, నాగార్జున, అఖిల్‌సాయి పాల్గొన్నారు.

ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, ఫిబ్రవరి15 : తెలంగాణ ఉద్యమకారులు గురువారం మండల కమిటీని ఎన్నుకున్నారు. 2001 నుంచి 2014 వరకు ఉద్యమంలో పనిచేసిన వారు మండల కేంద్రంలో సమావేశమై తమ డిమాండ్ల సాధన కోసం కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా ఆంగోత్ వీరాసింగ్, అధ్యక్షుడిగా ఉప్పునూతుల లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా సాంబయ్య, కాటి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా మేడిద లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లాడి వీరారెడ్డి, కార్యదర్శిగా రాజీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హరిత హోటల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 15 : భారత మంత్రిత్వ శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో రెండు రోజుల వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం హోటల్ హరిత కాకతీయలో జరిగింది. పీఎస్‌యూలు, ఎంఎస్ఎంఈల మధ్య వ్యాపార అనుసంధానంతో వారికి ప్రయోజనం చేకూర్చడానికి దీన్ని ఏర్పాటు చేసినట్లు ఎన్ఎండీసీ వెంకటేశం, జీఎం(మెటీరియల్స్) తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జీఎం, డీఐసీ హరిప్రసాద్, వరంగల్ (రూరల్) జీఎం డీఐసీ నరసింహమూర్తి రాష్ట్ర ప్రభుత్వం పథకాల గురించి వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ కె.శివరామప్రసాద్, ఎల్‌డీఎం శ్రీనివాస్, గ్రానైట్ ఇండస్ట్రీ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, ఆర్‌వో అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.